## ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 01.01.2022 ::

:: సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

:: గానం : డా॥ కొల్లూరు వందన బృందం, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ::

**01.** పల్లవి : మా పాలిటి సామి నంద గోపాలుడ లేవవయ్యా ।
ఏపారెడి ధర్మ చింతనెంతో దానము జేసెడు ।
గోపస్త్రీ జాతికెంతో ఇంపగు భోగ్య ప్రదమై ।
ఏపుగ నిరు కులముల కులదీపికా యశోద లెమ్మా ॥

॥ మా పాలిటి ॥

**02.** చరణం : ఆకసమును ఛేదించుక ఆ పరమ పదమును చేరి ।
సకల లోకములను గొలుచు శౌరీ అమరుల నియంత ।
మేకొను నిద్దుర విడిచి మేలుగ లెమ్మా నీ విటు ।
గైకొనుమా ప్రార్థనలను కరుణా సాగర రమ్మా ॥

॥ మా పాలిటి ॥

**03.** చరణం : బిరుద పెండెరమ్మనియెడి ఆభరణము తగ మెరసెడి ।
తరుగని సంపత్తు కలుగు తండ్రీ బలరామ దేవా ।
సరిగాదిక నిదురింపగ చాలును నీ సోదరుడు ।
మురహరుడును నీవు లేచి మోదమ్మున రారయ్యా ॥

॥ మా పాలిటి ॥

- - -